**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 25.05.2018.**

# 'మహానాడు 2018' సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు

ది.27.05.2018 నుండి 29.05.2018 వరకు తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమం, విజయవాడ కానూరు సిద్ధార్థా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం నందు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గౌ॥లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు, ఎమ్.ఎల్.ఎలు, ఎమ్.ఎల్.సిలు, ఎమ్.పిలు కార్యకర్తలు మరియు ఇతర తెలుగు దేశం పార్టీ నాయకులు హాజరుఅవుతారు. ఈ కార్యక్రమం సందర్భంగా నగరంలోని మరియు విజయవాడ మీదుగా ప్రయాణించు పలు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనది. ఈ ట్రాఫిక్ మళ్ళింపులు ది.26.05.2018 అర్ధరాత్రి నుండి 29.05.2018 అర్ధరాత్రి 12 గంటలవరకు జరుగుతుంది. మహానాడు సందర్భంగా సుమారు 200 మంది ట్రాఫిక్ వాలెంటీర్లు మరియు ట్రాఫిక్ వార్డెన్‌లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నియంత్రణలో పాల్గొంటారు.

⇨ **భారీ వాహనాలు మరియు లారీల మళ్ళింపులు**

అన్ని భారీ వాహనాలు మరియు లారీలను ది.26.05.2018 అర్ధరాత్రి నుండి 29.05.2018 అర్ధరాత్రి వరకు ఈ క్రింది సూచించిన విధంగా మళ్ళించడం జరుగుతుంది.

(1) **విశాఖపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
హనుమాన్ జంక్షన్ నుండి గుడివాడ-పామర్రు-చల్లపల్లి-అవనిగడ్డ-బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(2) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు- త్రోవగుంట - బాపట్ల - అవనిగడ్డ - చల్లపల్లి- పామర్రు - గుడివాడ- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(3) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - నల్గొండ - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - అద్దంకి - మేదరమెట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(4) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-** ఒంగోలు -మేదరమెట్ల - అద్దంకి -పిడుగురాళ్ళ -మిర్యాలగూడ - నల్గొండ - నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(5) **హైదరాబాద్ నుండి ఏలూరువైపు వెళ్ళు వాహనాలు:-**
ఇబ్రహీంపట్నం-మైలవరం-నూజవీడు-హనుమాన్ జంక్షన్ నుండి ఏలూరువైపు మళ్ళించడం జరుగుతుంది.

(6) **గుంటూరు వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
గుంటూరు- సత్తెన పల్లి -పిడుగురాళ్ళ -మిర్యాలగూడ - నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(7) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా గుంటూరు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - సత్తెనపల్లి మీదుగా గుంటూరుకు మళ్ళించడం జరుగుతుంది.

(8) **మచిలీపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
మచిలిపట్నం -పామర్రు- చల్లపల్లి- అవనిగడ్డ - బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

*(మిగతా 2వ పేజీలో...)*

(9) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా మచిలీపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు - బాపట్ల - అవనిగడ్డ - చల్లపల్లి - పామర్రు మీదుగా మచిలీపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(10) **మచిలీపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
మచిలీపట్నం - పామర్రు - హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు - విస్సన్నపేట - కల్లూరు - వైరా - ఖమ్మం - సూర్యాపేట మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

⇨ <u>వాహనదారులకు/ప్రజలకు సూచనలు</u>

★ **మచిలీపట్నం** వైపు నుండి మహానాడు ప్రాంగణమునకు విచ్చేసే వాహనదారులు కంకిపాడు-ఈడ్పుగల్లు - పెనమలూరు - తాడిగడప మార్గములో ప్రయాణంచేసి తాడిగడప 100 అడుగుల రోడ్డు వద్ద కుడి వైపుకు మలుపు తిరిగి తమ వాహనములు పార్కింగ్ ప్రదేశములైన అనుమోలు గార్డెన్స్ (పార్కింగ్ ప్రదేశం-2) అనుమోలు గార్డెన్స్ ఎదురుగా (పార్కింగ్ ప్రదేశం-3) నందు పార్కింగ్ చేసుకొనవలెను.

★ **గన్నవరం** వైపు నుండి మహానాడు ప్రాంగణమునకు విచ్చేసే వాహనదారులు గన్నవరం - కేసరపల్లి - నిడమానూరు - ఎనికేపాడు మార్గములో ప్రయాణంచేసి ఎనికేపాడు 100 అడుగుల రోడ్ వద్ద ఎడమ వైపు మలుపు తిరిగి తమ వాహనములు పార్కింగ్ ప్రదేశములైన పి.వి.పి సిద్ధార్థ కాళాశాల వెనుక (పార్కింగ్ ప్రదేశం-1) అన్నే కళ్యాణమండపం దగ్గరలో గల ఖాళీ ప్రదేశం (పార్కింగ్ ప్రదేశం-4) అన్నే కళ్యాణమండపం వెనుక (పార్కింగ్ ప్రదేశం-5) నందు పార్కింగ్ చేసుకొనవలెను.

★ **గుంటూరు** వైపు నుండి మహానాడు ప్రాంగణమునకు విచ్చేసే వాహనదారులు వారధి - గీతానగర్ - స్క్యూ బ్రిడ్జి - బెంజ్ సర్కిల్ వద్ద కుడివైపునకు బందరురోడ్డు వైపు మలుపు తిరిగి ఎన్.టి.ఆర్ సర్కిల్ - ఆటోనగర్ గేట్ - కామయ్యతోపు మార్గములో ప్రయాణంచేసి తమ వాహనములు పార్కింగ్ ప్రదేశాలైన ధనేకుల కళ్యాణమండపం (పార్కింగ్ ప్రదేశం-7) యార్లగడ్డ గ్ర్యాండ్‌ద్యూర్ వెనుక (పార్కింగ్ ప్రదేశం-8), రాధకృష్ణ వే బ్రిడ్జి (పార్కింగ్ ప్రదేశము-6), అనుమోలు గార్డెన్స్ (పార్కింగ్ ప్రదేశం-2) నందు పార్కింగ్ చేసుకొనవలెను.

★ **హైదరాబాద్** వైపు నుండి మహానాడు ప్రాంగణమునకు విచ్చేసే వాహనదారులు గొల్లపూడి వై జంక్షన్ - సితార జంక్షన్ - సింగ్ నగర్ ఫ్లైఓవర్ - వైవిరావ్ ఎస్టేట్ - పైపుల రోడ్డు జంక్షన్ - ఇన్నర్ రింగ్ రోడ్డు వద్దకు వచ్చి ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద ఎడమ వైపు మలుపు తిరిగి ఎనికేపాడు 100 రోడ్డు వద్దకు వచ్చి కుడి వైపు మలుపు తిరిగి తమ వాహనములు పార్కింగ్ ప్రదేశములైన పి.వి.పి సిద్ధార్థ కలేజ్ వెనుక (పార్కింగ్ ప్రదేశము-1), అన్నే కళ్యాణమండపం వెనుక (పార్కింగ్ ప్రదేశము-5) నందు పార్కింగ్ చేసుకొనవలెను.

కావున ది.27.05.2018 నుండి 29.05.2018 వరకు 'మహానాడు' కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు సాధ్యమైనంత కనీస స్థాయిలో ఉండేందుకు గాను చేపట్టిన ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను నగర ప్రజలందరు గమనించి పోలీస్ శాఖకు సహకరించగలరని మనవి.

**పోలీస్ కమీషనర్,**
**విజయవాడ సిటీ.**